RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

**4న రథసప్తమి వేడుకలు.. 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు**

**తిరుమల,ఫిబ్రవరి1(ప్రభాత సూర్యుడు):** తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

# తెలంగాణ కాంగ్రెస్‌లో చిచ్చు... బీజేపి ఆజ్యం?




## జనవరి 26కు మార్చ్ 31కి లింక్

**రేవంత్ బ్రదర్స్ సెటిల్మెంట్ల చిట్టాతో ఆగ మేఘాల మీద ఢిల్లీకి ఉత్తం?**

**మంత్రి వర్గానికి నోటిలో రాయిలా మారిన రేవంత్ బ్రదర్స్ వ్యవహారం**

**కొద్ది రోజులుగా పెండింగ్‌లో పలు కీలక ఫైళ్ళు.. సంతకాలు చేయని మంత్రులు**



తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజు రోజుకు రంజుమీద కొనసాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతి పక్ష బిఆర్ఎస్ పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. సందు దొరిప్పుడల్లా బీజేపి కూడా తనదైన రీతిలో విరుచుకుపడుతుంది. కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీజేపి నాయకత్వంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఒక్క ఆట ఆడిస్తుంది. ఈ క్రమంలోనే..రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, తన అనుయాయులపై ఒక కన్నేసి పెట్టినంట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రేస్ లో చిచ్చుకు బీజేపి ఆజ్యం పోస్తోంది. ?

**పొలిటికల్ డెస్క్ - ప్రభాత సూర్యుడు**

**చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్‌రావు ప్రత్యేకం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో జనవరి 26 కు మార్చ్ 31 చాలా పెద్ద వ్యూహం ఉన్నదని ప్రభుత్వంలో అతి దగ్గర వ్యక్తులతో ప్రభాత సూర్యుడు పత్రికకు అందిన విశ్వసనీయ సమాచారం. వివరాలకు పోతే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చింది మేమే... తెచ్చింది మేమే... అని అప్పటి అసెంబ్లీ ఎన్నికలలో అమ్మ సోనియా గాంధీని జపం చేస్తూ, ప్రచారం చేసిన విషయం తెలిసిందే. ఓట్ల పండగ అయిపోయిన తర్వాత, జానారెడ్డి నేనే ముఖ్యమంత్రినని, ఉత్తంకుమార్ రెడ్డి నేనే ముఖ్యమంత్రినని, కోమటిరెడ్డి బ్రదర్స్ మేమే ముఖ్యమంత్రులమని, నేను సీఎల్పీ లీడర్ ను, అందులో దళితున్ని నేనే ముఖ్యమంత్రినని బట్టి విక్రమార్క, మాది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం, మా తండ్రిగారైన దామోదరం రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడని, అందరికంటే నేనే విద్యావంతుణ్ణి, ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడగలను ముఖ్యమంత్రికి ఉండే అన్ని అర్హతలు తనకే ఉన్నాయని శ్రీధర్ బాబు అంతకుముందు ఉప ముఖ్యమంత్రిగా చేశాను, అందులో దళితున్ని కాబట్టి నేనే ముఖ్యమంత్రినని దామోదరం రాజనర్సింహ, ఇందిరాగాంధీ కాలం నుంచి, రాజీవ్ గాంధీ కాలం నుంచి, మన్మోహన్ సింగ్ కాలం నుంచి, గాంధీ కుటుంబానికి నమ్మిన బంటునని, నేను సీనియర్ నని, నేనే ముఖ్యమంత్రి కానున్నానని వి.హనుమంతరావు ఇలా ఈ పై అందరూ 2014లో ఉత్తర ప్రగల్బాలు పలికి బొక్క బోర్లా పడ్డ విషయం కళ్ళముందే చూసాం. 2014 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బొటా బొటీనా ఎమ్మెల్యే సీట్లు గెలిచి, గెలిచిన వాళ్ళందరూ కెసిఆర్ డబ్బు సంచులకు అమ్ముడుపోయి, కాంగ్రెస్ పార్టీని జీవచ్ఛవంగా చేసింది, ఈ పై పెద్ద మనుషులే కదా!!! అని కాంగ్రెస్ వీరాభిమానులు అంటున్నారు. తాడు, బొంగరం, లేని కాంగ్రెస్ పార్టీని నెత్తిన పెట్టుకొని, చావో రేవో అంటూ తన భుజస్కందాలపై వేసుకొని పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అప్పటి కెసిఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా, కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, లక్షల కోట్ల కెసిఆర్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా, పాత తెలుగుదేశం పార్టీ శ్రేణులను, అభిమానులను కలుపుకొని, కాలుకు బలపము కట్టుకొని, ఇటు బి ఆర్ ఎస్ కు అటు బిజెపి కుల, మత రాజకీయాలకు వ్యతిరేకంగా" చావో రేవో" అన్న ధోరణిలో తెలంగాణ గ్రామ గ్రామాన తిరిగి, తెలంగాణలో ఉనికే లేని కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఎవ్వరూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అసెంబ్లీ సీట్ల సంఖ్యను తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డి అన్న విషయం తెలిసిందే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, మళ్లీ అప్పుడు 2014 నాటి పరిస్థితులను సృష్టించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా ఎన్ని ప్రయత్నాలు చేశారో?? మనం కళ్ళారా!! చూశాం. తమకే ముఖ్యమంత్రి పదవి కావాలని, ఎన్ని ఎత్తుగడలు సీనియర్లు వేశారో కూడా చూశాం. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజల ముందు ఎంత చులకన చేశారో!! కళ్ళారా చూశామని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు అంటుండడం వింటూనే ఉన్నాం. అయినప్పటికీ ఢిల్లీ కాంగ్రెస్ అధినాయకత్వం దూరదృష్టితో ఆలోచించి, తెలంగాణలో ఉనికిని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి%ఎ% జీవం పోసింది రేవంత్ రెడ్డి అని ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు నమ్మడం రేవంత్ రెడ్డికి కలిసి వచ్చిన అదృష్టం. ఎవరు ఎన్ని గూడుపుఠాణీలు చేసిన చివరికి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం లో కేంద్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గాంధీ తో సహా అందరి దూర దృష్టితో రేవంత్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ముఖ్యమంత్రిని చేయడం మన కళ్ళ ముందు ఉన్న సజీవ సాక్ష్యం. కాలం గడుస్తుంది. సంవత్సర కాలం అయ్యింది. ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతోపాటు, ఎన్నో వాగ్దానాలు చేసిన విషయం విదతమే. రైతుల రుణమాఫీ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, కరెంటు చార్జీలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,



ఆసరా పింఛన్లు, వితంతు పింఛన్లు, వృద్ధుల పెన్షన్లు, నిరుద్యోగ విద్యార్థులకు నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు ఉచిత టూ వీలర్లు ఇలా ఎన్నో పథకాలను అమలు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన కత్తి మీద సామె అయ్యింది. అతి కష్టంగా అధికారంలోకి వచ్చాం అన్న విషయం గుర్తుపెట్టుకుని మంత్రివర్గ సహచరులు అందరూ రేవంత్ రెడ్డికి సంపూర్తి మద్దతిచ్చి ప్రభుత్వాన్ని సుస్థిరంగా ఉంచి, గ్రూపు రాజకీయాలు చేయక ప్రభుత్వాన్ని, పార్టీని సుస్థిరంగా ఉంచి పాలన చేయాల్సింది పోయి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దించే పగడ్బందీ కుట్ర జరుగుతుందని విశ్వసనీయవర్గాల వల్ల తెలుస్తుంది. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు గుస గుసలు పెట్టుకుంటున్న విషయం ప్రభాత సూర్యుడు పత్రికకు అందింది. ముందే చెప్పినట్లు జనవరి 26 కి, మార్చ్ 31కి ఖచ్చితమైన లింకు ఉన్నదన్న విషయం గురించి మాట్లాడుకుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 26 ను ఒక గోల్ డే గా పెట్టుకొని ప్రజలకు అందించాల్సిన పథకాలను జనవరి 26 న చెల్లించేటట్లు వ్యూహం రూపొందించుకొని పత్రికా సమావేశం ఏర్పాటు చేసి, జనవరి 26 లోపల ప్రధానమైన నాలుగు పథకాలను అందిస్తామని చెప్పడం జరిగింది. అసలు కిటుకు ఇక్కడే మొదలైంది. అదను చూసుకొని, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు లు మోఖా చూసుకొని "ప్రభుత్వానికి వచ్చే విత్త రాబడి ఫైళ్లపై సంతకాలు" చేయక పోవడంతో ప్రభుత్వానికి వచ్చే రాబడి నిలిచిపోయిందని అందువల్ల జనవరి 26 బదులు మార్చ్ 31ని గోల్ డే గా రేవంత్ రెడ్డి పెట్టుకున్నట్లు, అందుకే డేటు మార్చి 31ని డెడ్లైన్ గా రేవంత్ రెడ్డి పొడిగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జనవరి 26న ఇస్తామన్న పథకాలను నిలిపివేసి ప్రజలలో రేవంత్ రెడ్డిని చులకన చేయాలని వ్యూహం రూపొందించుకున్న ఉత్తంరెడ్డి టీం గెలిచినట్లుగా, రాక్షస ఆనందం పొందుతున్నారని రేవంత్ రెడ్డి మద్దతుదారులు అనడం కొస మెరుపు. మార్చి 31 వరకు పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడంతో ఇరకాటంలో పడిపోయాడు. రేవంత్ రెడ్డిని ప్రజలలో చులకన చేయడానికి, అమలు చేయాల్సిన పథకాలను తూట్లు పొడుస్తూ, ప్రభుత్వానికి వచ్చే రాబడి ఫైళ్లపై సంతకాలు చేయక, సీఎం రేవంత్ రెడ్డిని కార్నర్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అందుకే జనవరి 26 వరకు ప్రజలకు అందాల్సిన అన్ని పథకాలను అందకుండా చేసి, సీఎం రేవంత్ రెడ్డి ని ఇరకాటంలో పడేశారని సమాచారం వస్తుంది. ఇదే అదును చూసుకొని, రేవంత్ రెడ్డి సోదరులు ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకొని వేలకోట్ల రూపాయల సెటిల్మెంట్లు చేస్తున్నట్లు, రేవంత్ రెడ్డి సహోదరుల ఇంటిముందు వందల కార్లు నిలిచి ఉంటున్నట్లు, వీడియో క్లిప్పింగ్ లతో, భూదందాల చిట్టాతో, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలతో లోపాయి కార ఒప్పందాలు ఉన్నాయంటూ, ఇంకా ఇతరత్రా సమాచారంతో ఉత్తంకుమార్ రెడ్డి పగడ్బందీ ఫైల్ ను తయారు చేసుకుని ఢిల్లీ అధిష్టానానికి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మొత్తం సమాచారాన్ని తెలుసుకున్న బిజెపి అదును కోసమే ఎదురుచూస్తూ సరి అయిన సమయంలో ఢిల్లీ బిజెపి కేంద్ర నాయకత్వం నడ్డా తో పాటు, అమిత్ షా లు రహస్యంగా రంగంలోకి దిగి రేవంత్ రెడ్డిని బుజ్జగించి, తెలంగాణలో కొత్త పార్టీ ఏర్పాటుకు వ్యూహం రూపొందించుకోమని పథకం రచించినట్లు ఢిల్లీ వర్గాల నుండి అందుతున్న సమాచారం. ఎంతో స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందించాలనే దృఢ సంకల్పం ఉన్న రేవంత్ రెడ్డికి కష్టకాలం ఎదురయిందని కొంతమంది కాంగ్రెస్ అభిమానులు అంటున్నట్లు తెలిసింది.అందుకే రేవంత్ రెడ్డి మార్చి 31ని డెడ్లైన్ డేట్ గా పెట్టుకొని ప్రజలకు చెల్లించే అన్ని పథకాలను మార్చి 31 వరకు పెండింగ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలతో తెలిసింది. అసమ్మతి మంత్రులతో ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అస్తిత్వంలో పడితే వెంటనే బిజెపి రంగంలోకి రావాలని బిజెపి నడ్డా టీం వ్యూహాలు రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ బిజెపి అనుకున్నట్లే జరిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిక్కులు తలెత్తితే రేవంత్ రెడ్డి ని మచ్చుక చేసుకోవడానికి బిజెపి పగడ్బందీ వ్యూహం రూపొందించినట్లు తెలిసింది. ప్రభుత్వం మైనారిటీలో పడితే తిరిగి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తూ, కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో నిర్వీర్యం చేయాలని, అందుకు సీఎం రేవంత్ రెడ్డిని ఒక కొత్త పార్టీని ఏర్పాటు చేయిస్తూ, బిజెపి, తెలుగుదేశం, జనసేన ఇంకా ఇతర కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని జతకట్టి, మధ్యంతర ఎన్నికలకు కూడా సన్నిహిద్ధంగా ఉండునట్లు రేవంత్ రెడ్డి సమాచారం అందించినట్లు కొంతమంది బీజేపీ నాయకులు అంటుండడం, అందులో రేవంత్ రెడ్డి పాత ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని కూడా చర్చించుకున్నట్లు తెలుస్తుంది. ఉత్తంకుమార్ రెడ్డి సంవత్సర కాలంలో, రేవంత్ రెడ్డి సోదరులు భూ అక్రమ లావాదేవీల రిజిస్ట్రేషన్ల ఫైళ్లతో సహా రేవంత్ రెడ్డి చేసిన అవినీతి అంశాల, విషయాలపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితర ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు ఫిర్యాదు చేయడం కోసం ఉత్తంకుమార్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీ బయలుదేరినట్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు పెద్దలు చర్చించుకుంటున్న విషయాలు బహిర్గతం కావడంతో అసలు విషయాలు బయటకు తెలుస్తుంది.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

**దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు**

**ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు**

**నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం : మాజీ మంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్,ఫిబ్రవరి1(ప్రభాత సూర్యుడు): దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే ధోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

**అమరావతి,ఫిబ్రవరి1(ప్రభాత సూర్యుడు):** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# క్యారెట్‌తో హెయిర్ మాస్క్

## జుట్టు పెరగడానికి బెస్ట్ ఆప్షన్




**క్యారెట్ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. క్యారట్‌లో పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ ఏ, బి,సితో పాటు ఇతర పోషకాలు ఉంటాయి. క్యారెట్ ఆరోగ్యానికే కాదు జుట్టు సంరక్షణకు ఎంతో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకోసం మీరు చేయాల్సిందల్లా క్యారెట్‌తో కొన్ని పదార్థాలను కలిపి హెయిర్ మాస్క్ తయారు చేసుకుని వాడటమే. ఈ విధంగా క్యారెట్ హెయిర్ మాస్క్ వాడటం వల్ల ఏవైనా హేర్ ప్రాబ్లమ్స్ ఉన్నా కూడా తొలగిపోతాయి. జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. ఇన్ని బెనిఫిట్స్ ఉన్న క్యారెట్ హెయిర్ మాస్క్‌లు ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.**

### క్యారెట్, అవకాడో మాస్క్:

క్యారెట్స్, అవకాడోలను సమంగా తీసుకుని వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆపై వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్టులాగా చేసుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని ఒక చిన్న బౌల్ లోకి తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్ల తేనెను కలుపుకోవాలి. తర్వాత ఆ మిశ్రమాన్ని స్కాల్ప్ నుంచి జుట్టు కుదుళ్ల వరకు అప్లై చేసి.. స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల పాటు అలాగే ఉంచిన తర్వాత మైల్డ్ షాంపుతో తలస్నానం చేయాలి. పొడి జుట్టు ఉన్న వారు ఈ మాస్క్ వాడితే జుట్టు మృదువుగా తయారవడంతో పాటు ఒత్తుగా పెరుగుతుంది.







### క్యారెట్, ఆలివ్ ఆయిల్ మాస్క్:

ఈ మాస్క్ జుట్టు పెరుగుదలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకోసం ముందుగా ఒక మీడియం సైజు ఉన్న క్యారెట్‌ను తీసుకుని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆపై వాటిని మిక్సీ జార్‌లో వేసి అందులో రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, నిమ్మరసం వేసి మెత్తని పేస్ట్‌లాగా చేసుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసి అది ఆరే అంత వరకూ ఉంచుకోవాలి. ఆ తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. 2017 జర్నల్ అఫ్ డెర్మటాలజికల్ సైన్స్‌లో ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం క్యారెట్‌లో ఉండే విటమిన్స్ స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చుండ్రును తగ్గిస్తాయి. ఇందుకు సంబంధించిన పరిశోధన దక్షిణ కొరియాలోని సియోల్ యూనివర్సిటీలో జరిగింది. ఇందులో పాల్గొన్న డెర్మటాలజిస్ట్‌లు క్యారెట్ సంబంధిత హెయిర్ మాస్క్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయని వెల్లడించారు.

### క్యారెట్,ఎగ్ మాస్క్:

ఈ హెయిర్ మాస్క్ కూడా జుట్టు రాలడాన్ని తగ్గించి వెంట్రుకలు బలంగా, ఒత్తుగా పెరగడానికి ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మాస్క్ కోసం ఒక క్యారెట్ ను తీసుకుని దానిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆపై మిక్సీ జార్ తీసుకొని అందులో గుడ్డు పగులగొట్టి వేసుకోవాలి. దానిలోనే క్యారెట్ ముక్కలు , రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట తర్వాత వాష్ చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

### క్యారెట్, కొబ్బరి పాల మాస్క్:

ఈ మాస్క్ కోసం ముందుగా ఒక క్యారెట్ తీసుకుని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆపై వాటిని మిక్సీలో వేసి జ్యూస్ పట్టుకొని దాని నుంచి రసాన్ని ఒక బౌల్‌లో ఫిల్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిలో పావు కప్పు కొబ్బరిపాలను కూడా కలుపుకోవాలి. అనంతరం కాటన్ బాల్ సహాయంతో ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి అప్లై చేయాలి. అరగంట పాటు అలాగే ఉంచి ఆపై షాంపుతో తలస్నానం చేయాలి. ఇది జుట్టు డ్యామేజ్‌ను తగ్గించి జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతుంది. అంతే కాకుండా జుట్టు బాగా పెరగడానికి ఉపయోగపడుతుంది.

# బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్

## రూ.5 లక్షలు పెడితే రూ.15 లక్షలు




ప్రస్తుత కాలంలో సంపాదించిన మొత్తంలో ఎంతో కొంత పొదుపు పేరిట సేవ్ చేయాలని చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. . ఎందుకంటే ఇప్పుడు పొదపు చేస్తే భవిష్యత్తులో కుటుంబంకు, పిల్లలకు ఉపాయోగకరంగా ఉంటుదని ఆలోచన చేస్తుంటారు. అయితే ఈరోజుల్లో పెట్టుబడి పెట్టేందుకు అనేక మార్గాలున్నప్పటికీ ఎలాంటి రిస్క్ లేకుండా.. మంచి రాబడులు వచ్చే స్కీమ్స్ లో నగదును పొదుపు చేయాలని చూస్తారు. మరి, అలాంటి వాటిలో ప్రభుత్వ సెక్యూరిటీ కలిగిన పోస్టాఫీస్ స్కీమ్స్ అనేవి బెస్ట్ అనే చెప్పావచ్చు. ఎందుకంటే.. ఈ పోస్టాఫీసు స్కీమ్స్ లో ఎలాంటి రిస్క్ ఉండదు. అయితే ఇప్పటి వరకు ఈ పోస్టాఫీసులో డబుల్ పెట్టుబడులు వచ్చే రకరకాల స్కీమ్స్ అందుబాటులోకి ఉన్నాయి. కానీ, పెట్టిన పెట్టుబడి మూడంతలు అయ్యే స్కీమ్ గురించి ఎప్పుడు వినకపోయి ఉంటారు. మరీ, అలాంటి బెస్ట్ స్కీమ్ ఇప్పుడు పోస్టుఫీసుల అందుబాటులో ఉంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. చాలామంది ఎలాంటి రిస్క్ లేకుండా పెట్టుబడి డబుల్ అయ్యే స్కీమ్స్ గురించి వెతుకుతూ ఉంటారు. అయితే అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం పోస్టాఫీసు ద్వారా మంచి వడ్డీ రేట్లు కల్పించే బెస్ట్ స్కీమ్ ను అందుబాటులోకి వచ్చింది. మరీ స్కీమ్ పేరే 'పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్'. ఇది బ్యాంకుల్లో ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే మెరుగైన వడ్డీ రేటును కల్పిస్తోంది. అంత్షేకాకుండా.. ఈ స్కీమ్ లో పెట్టుబడి పెడితే మూడు రెట్ల లాభం అందిస్తుంది. అంతేకాకుండా.. పోస్టాఫీసులో టైమ్ డిపాజిట్ పథకాలు 1, 2, 5 ఏళ్ల టర్మ్‌తో వస్తున్నాయి. అందుకోసం మీరు 5 ఏళ్ల కాల వ్యవధితో పోస్టాఫీసులో రూ.5 లక్షలు డిపాజిట్ చేయాలి. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఐదేళ్ల టైమ్ డిపాజిట్లపై 7.5 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. ఈ వడ్డీ రేటుతో లెక్కిస్తే 5 ఏళ్ల తర్వాత మీ పెట్టుబడి రూ. 7.24 లక్షలు అవుతుంది. కానీ, మీరు ఈ మొత్తాన్ని విత్ డ్రా చేయకుండా మరో 5 ఏళ్లు పొడిగించాలి. ఈ విధంగా 10 సంవత్సరాల పాటు రూ. 5 లక్షలపై వడ్డీ ద్వారా రూ. 5.51 లక్షలు అందుతుంది. అదే సమయంలో మీరు మరో ఐదు ఏళ్ల పాటు ఈ స్కీమ్ పొడిగించుకున్నారు అనుకోండి.. అప్పుడు మీ పెట్టుబడి రూ.5 లక్షలపై వడ్డీ మొత్తం రూ. 10.24 లక్షలు అవుతుంది. ఈ విధంగా మీ అసలు, వడ్డీ కలిపి చేతికి 15 ఏళ్ల తర్వాత రూ. 15,24,149 వరకు అందుతాయి. అయితే ప్రస్తుతం పోస్టాఫీసులో ఏడాది టర్మ్ డిపాజిట్ స్కీమ్ 6.9 శాతం వడ్డీ రేట్లు ఉన్నాయి. అలాగే రెండేళ్ల టైమ్ డిపాజిట్ స్కీమ్‌పై 7 శాతం, మూడు సంవత్సరాల ఎఫ్‌డీపై 7.1 శాతం, ఐదేళ్ల డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ అందిస్తుంది. ఇక ఇక్కడ మీరు ఎంచుకున్న స్కీమ్ బట్టి పొడిగించుకోవాలనుకున్నప్పుడు ఈ విషయాలను గుర్తించుకోవాలి. అందులో ముఖ్యంగా ఏడాది డిపాజిట్ అయితే మెచ్యూరిటీకి 6 నెలల ముందే పొడిగింపు అభ్యర్థన చేసుకోవాలి. ఒకవేళ రెండేళ్ల టెన్యూర్ అయితే ఏడాదిలోపే.. 3, 5 ఏళ్లలోపు ఎఫ్‌డీ పై పొడిగింపునకు 18 నెలల లోపే పోస్టాఫీసుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక డిపాజిట్ చేసే సమయంలోనూ టెన్యూర్ పొడిగింపుపై కచ్చితంగా తెలియజేసేఉంటుంది.

# మీ వైఫై స్పీడ్ తక్కువగా ఉందా?

మీ స్మార్ట్ ఫోన్, టాబ్లెట్, స్మార్ట్ టీవీ ఇలా అనేక వాటి వినియోగంలో ఇంటర్నెట్ అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటే, వైఫై ఉపయోగం చాలా పెరిగింది. ప్రతి పరికరానికి సజావుగా పనిచేయడానికి వేగవంతమైన ఇంటర్నెట్ అవసరం. చాలా సార్లు వైఫై సరిగ్గా పని చేయక లేక మరేదో కారణంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ సరిగా ఉండదు. ఒక్కొక్కసారి వెబ్ సైట్ తెరవడానికి కూడా చాలా సమయం పడుతుంది. వైఫై ఇంటర్నెట్ వేగం నెమ్మదిగా మారడానికి గల కారణాలను ఓసారి తెలుసుకుందాం. వైఫై ఇంటర్నెట్ వేగం మీ నుండి రూటర్ దూరంపై కూడా ఆధారపడి ఉంటుంది. మీరు రౌటర్ నుండి ఎంత దూరంలో ఉంటే ఇంటర్నెట్ వేగం అంత తక్కువగా ఉంటుంది. దీని కారణంగా మీరు కనెక్షన్ డ్రాప్ ను ఎదుర్కోవలసి రావచ్చు. ఇది కాకుండా చాలా పరికరాలను వైఫైకి కనెక్ట్ చేయడం రూటర్ పాతది కావడం వల్ల వేగం కూడా నెమ్మదిగా మారవచ్చు. మీరు అపార్ట్మెంట్ లేదా జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతంలో నివసిస్తుంటే వైఫై సిగ్నల్ లో ప్రబ్లామ్స్ ను ఎదురుకుంటారు. నెమ్మదిగా ఇంటర్నెట్ వేగం సమస్య విషయంలో మీరు రూటర్‌ను 15 సెకన్ల పాటు ఆఫ్ చేసి ఆపై దాన్ని మళ్లీ ఆన్ చేయాలి. ఇది వేగాన్ని ప్రభావితం చేయవచ్చు. వైరస్ లు మీ పరికరంలో ఇంటర్నెట్ వేగాన్ని కూడా నెమ్మదిస్తాయి. అటువంటి పరిస్థితిలో పరికరాన్ని యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌తో స్కాన్ చేయాలి. అలాగే డివైస్ ఆపరేటింగ్ సిస్టమ్, యాప్ లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. ఇంకా రూటర్ నుండి దూరంగా ఉన్నప్పుడు 5+ఎఓ బ్యాండ్ స్పీడ్‌ని ఉపయోగించడం మంచిది. పాత నెట్‌వర్క్ డ్రైవర్‌లు మీ పరికరాన్ని వైఫైకి కనెక్ట్ చేయడంలో సమస్యలను కలిగిస్తాయి. మీరు వాటిని మాన్యువల్‌గా లేదా డ్రైవర్ అప్డేటర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో అప్డేట్ చేయవచ్చు. మీ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ అందించిన డిఫాల్ట్ డొమైన్ నేమ్ సిస్టమ్‌ని ఇతర సెట్టింగ్ లకు మార్చడం ద్వారా మీరు ఇంటర్నెట్ వేగం, నెట్‌వర్క్ కనెక్టివిటీని మెరుగుపరచవచ్చు. వైఫైకి కనెక్ట్ చేయబడిన పెద్ద సంఖ్యలో పరికరాలను డిస్ కనెక్ట్ చేయడం ద్వారా కూడా మెరుగుదలను చేయవచ్చు.



# స్మార్ట్‌ఫోన్ వినియోగంలో చైనా టాప్



స్మార్ట్ ఫోన్ మనిషి జీవితంలో భాగమైపోయింది. ఏ పనిచేయాలన్నా స్మార్ట్ ఫోన్ తప్పనిసరైంది. విద్య, వినోదం, ఆటలు, పాటలు, టెక్నాలజీ, జనరల్ నాలెడ్జ్, బ్యాంకింగ్, వీడియో కాలింగ్.. ఇలా ఏ పని కావాలన్నా స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే భయపడనవసరం లేదు. ఫోన్ చేతిలో లేకపోతే ఏదో కోల్పోయిన ఫీలింగ్ కలుగుతోంది. మూడు, నాలుగేళ్ల పిల్లలు కూడా స్మార్ట్ ఫోన్లో వీడియోలు చూడకుండా ముద్ద ముట్టని పరిస్థితి తరచుగా చూస్తూనే ఉన్నాం. సినిమాలు చూడాలంటే స్మార్ట్ పోన్ ఉంటే చాలు. హ్యాపీగా కుర్చున్న చోటనే సినిమాలు చూడొచ్చు. కాపీ కూడా చేయాల్సిన అవసరం లేదు. ఒక్కరమే జర్నీ చేస్తున్నప్పుడు బోర్ కొడుతోందని భయం లేకుండా కూడా ఆన్లైన్లోనే సినిమాలు ఎంచక్కా చూసేయచ్చు. థియేటర్కి పోయి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండానే అందరూ ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ఫాంలలో బోలెడు సినిమాలు వెబ్ సిరీస్లు ఆన్లైన్లోనే చూసి ఎంజాయ్ చేసేస్తున్నారు. ఇది అందరికీ సౌకర్యవంతంగా కూడా ఉంటోంది. కరోనా తరువాత ఆన్ లైన్ క్లాసులు, వర్క్ ఫ్రమ్ హెూం, ఆన్ లైన్ ట్రేడింగ్ అంటూ ఎన్నో పనులు మొబైల్లోనూ చేస్తున్నారు.

**సర్వేలో ఏం తేలింది..**

మెక్ గిల్ విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం ప్రపంచంలోనే చైనా స్మార్ట్ ఫోన్ వినియోగంలో మొదటి స్థానంలో ఉంది. జాబితాలో సౌదీ అరేబియా 2వ స్థానంలో ఉండగా, మలేషియా మూడో స్థానం, బ్రెజిల్, దక్షిణ కొరియాలు 4, 5 స్థానాల్లో ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఇరాన్, కెనడా, టర్కీ, ఈజిప్ట్ నేపాల్ ఉన్నాయని మెక్గిల్ నివేదిక పేర్కొంది. కా, స్మార్ట్ఫోన్ వినియోగం పరంగా మన భారతదేశం జాబితాలో 17వ స్థానంలో నిలిచింది.

**ఆన్ లైన్ సేవలు మొత్తం మొబైల్లోనే..**

బ్యాంకు సేవలు.. పలు రకాల బ్యాంకుల సేవలు ఇప్పుడు ఆన్లైన్లోనే దొరకుతున్నాయి. బ్యాంకుల చుట్టూ తిరిగి సమయం వృథా అవుతుందన్న టెన్షన్ లేదు. పెన్ను, పేపర్లు పట్టుకుని తిరగాల్సిన పనిలేదు. ఎవర్నీ అడగాల్సిన అవశ్యం లేదు. అన్నీ చేతిలో ఉన్న స్మార్ట్ పోన్తో చకచకా జరిగిపోతున్నాయి. మరీ అత్యవసరం అయితే తప్ప మనం బ్యాంకు మెట్లు తొక్కాల్సిన పనిలేకుండా పోతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగంపై మెక్ గిల్ విశ్వవిద్యాలయం ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించింది. ఈ జాబితా ప్రకారం స్మార్ట్ పోన్కు బానిసైన దేశాల వివరాలు వెల్లడించింది. ఇటీవల సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తర్వాత స్మార్ట్ ఫోన్ వినియోగం మరింత ఎక్కువైంది. ఎంతలా అంటే కొందరైతే రోజుకు 15 నుంచి 18 గంటలు కూడా స్మార్ట్ఫోన్లో ఉంటున్నారు. అంటే, వారు కనీసం నిద్ర కూడా సరిగా పోవడం లేదన్నమాట. స్మార్ట్ ఫోన్లో ఉన్న డిజిటల్ వెల్ బీయింగ్ ఆప్షన్లో చూస్తే వారు రోజుకు ఎంత సమయం ఫోన్ వినియోగించారో తెలుస్తుంది. దీంతోపాటు వారు ఏయే యాప్స్ ఎంతసేపు వాడారో కూడా తెలుస్తుంది. ఇన్స్టా, ఫేక్ బుక్, యూబ్యూబ్లో రీల్స్కు అలవాటు పడి వాటిని చూస్తూ గంటలు కరిగిపోతుంటే గుర్తించలేని స్థితిలో కొంతమంది యువత ఉంటే, మరికొందరు రీల్స్ను చూసి వారు కూడా చేయడం అభిమానుల్ని సంపాదించే పనిలో ఉంటున్నారు.

**అదే స్థాయిలో దుష్పరిణామాలు**

స్మార్ట్ ఫోన్ ను ఎంతవరకు వాడాలో అంతే వాడకుండా దుర్వినియోగం చేస్తే దుష్ప్రభావాలు కూడా అంతేస్థాయిలో ఉన్నాయి. ఇటీవల పోర్న్ కంటెంట్ చూడటానికి, సోషల్ మీడియాలో ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు పెడదోవ పట్టి చెడిపోతున్నారు. సరైన నిద్ర లేకుండా చీకట్లలోనూ అదేపనిగా చూస్తూ కంటి చూపుకు ఎసరు పెట్టుకుంటున్నారు. అతిగా సోషల్ మీడియా వాడుతూ పెట్టే పోస్టుల కారణంగా, తెలిసో తెలియకో ఫేక్ న్యూస్ను షేర్ చేయడం ద్వారానో సమాజంలో, వ్యక్తిగతంగా, కులమతాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అందుకే అతి సర్వత్రా వర్జయేత్ అంటారు పెద్దలు.

